# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 338 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 15 జూలై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## సమోసా, జిలేబీపై హెచ్చరికలు!

న్యూఢిల్లీ, హైదరాబాద్, జులై 14 (నమస్తే ఉదయం)

ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించి స్థూలకాయం, అసాంక్రమిక వ్యాధులను నిరోధించే లక్ష్యంతో కేంద్ర ఆరోగ్య శాఖ కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సమోసా, జిలేబీ, కచోరీ, పిజ్జా, బర్గర్, ఫ్రెంచ్ ఫ్రైస్, గులాబ్ జామూన్, వడాపావ్, శీతల పానీయాలు తదితర స్నాక్స్‌లో ఉండే చక్కెర, నూనె పరిమాణాన్ని వెల్లడిస్తూ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలను కేంద్ర ఆరోగ్య శాఖ కోరింది. స్థూలకాయాన్ని ఎదుర్కోవడంపై రోజూ గుర్తు చేసేందుకు అన్ని లెటర్ హెడ్లు, ఎన్వలప్‌లు, నోట్‌ప్యాడ్లు, ఫోల్డర్లు, ప్రచురణలు వంటి ఆఫీస్ స్టేషనరీపై ఆరోగ్య సందేశాలు ముద్రించాలని కూడా ఆరోగ్య శాఖ పిలుపునిచ్చింది.

# పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి, పొంగులేటి

వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం

వెన్నాడుతున్న కేసీఆర్ పాలనా వైఫల్యాలు

ఏపీ ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు



ఖమ్మం, జులై 14 (నమస్తే ఉదయం)

కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ-ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టులు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల ..మిగతా 2లో

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు




పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్‌కు సన్నబియ్యం ఆలోచన రాలేదని విమర్శలు

పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే

కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ

కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి

బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం

రైతులకు రుణమాఫీ...బోనస్ ఇచ్చిన ఘనత మాది

కెసిఆర్ కట్టిన కాళేశ్వరం..కూలేశ్వరంగా మారింది


ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టం లేదు

నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ

బిఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు చేసిన సీఎం రేవంత్

నల్గొండ, జులై 14 (నమస్తే ఉదయం)

బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను ..మిగతా 2లో





రామోజీ ఫిల్మ్‌సిటీలో

## శ్రీమద్భాగవతం చిత్రీకరణ

ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్

హైదరాబాద్, జులై 14 (నమస్తే ఉదయం)

రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం-పార్ట్1' చిత్రీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని రూపొందిస్తోంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణం. రామోజీరావు ఫిల్మ్‌సిటీ-ని అద్భుతంగా నిర్మించారు. నేను యూనివర్సల్ స్టూడియో చూడలేదు. రామోజీ ఫిల్మ్‌సిటీ-.. దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో. ఇది తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా. శ్రీమద్భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు మూవీ టీమ్‌ను అభినందిస్తున్నా. నలభయేళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైంది. కొవిడ్ సమయంలో మళ్లీ ఆ సీరియన్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించింది. 2035లోపు తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీనికోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుంటు-న్నాం. ఇందులో సినీ రంగానికి ప్రత్యేక చాప్టర్ ఉంటుంది. నాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ ఎంత పాపులర్ అయిందో.. 'శ్రీమద్భాగవతం పార్ట్-1' కూడా అంత హిట్ అవ్వాలని కోరుకుంటున్నట్లు రేవంత్‌రెడ్డి అన్నారు.



## గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం

ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి ముర్ము

ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం

న్యూఢిల్లీ, జులై 14 (నమస్తే ఉదయం)

రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా . .మిగతా 2లో



కవితపై వ్యాఖ్యలకు

## కట్టుబడి ఉన్నా

ఆమె మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి

మండలి చైర్మన్ గుత్తాకు

తీన్మార్ మల్లన్న వినతిపత్రం

హైదరాబాద్, జులై 14 (నమస్తే ఉదయం)

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమర్థించుకున్నారు. 2017 తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒక పుస్తకం ప్రచురించిందని.. ఆ పుస్తకానికి ముందుమాట రాసింది కేసీఆరేనని గుర్తుచేశారు. ఆ పుస్తకంలో 'మంచం పొత్తు - కంచం పొత్తు' అని ఉంటుందని చెప్పుకొచ్చారు . తెలుగు వ్యాకరణ భాషపై తనకు పట్టు- ఉందని ఉద్ఘాటించారు తీన్మార్ మల్లన్న. ఏ .మిగతా 2లో

కాలంకాదు..

## కాంగ్రెస్ కాటేస్తోంది

కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్రనిర్లక్ష్యం

రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం

ఎక్స్ వేదికగా కేటీఆర్ ఘాటు విమర్శలు



హైదరాబాద్, జులై 14 (నమస్తే ఉదయం)

కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్ష్యం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర .మిగతా 2లో

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

**మొదటి పేజీ తరువాయి...**

కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉ ందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళ్లు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

**మొదటి పేజీ తరువాయి...**

గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరపున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరఫున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ- చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరఫున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు. రోజూ ఉదయం తన కారును తానే తుడుచుకుంటారు. మొక్కలకు నీళ్లు పెట్టడం ఆయన దినచర్యల్లో ఒక భాగం. చివరకు తన పాదరక్షలను కూడా తానే శుభ్రం చేసుకుంటారు. పాదాభివందనాలకు ఆయన ఆమడదూరంలో ఉంటారు. పొగడ్తలను సహించరు. ఇకపోతే ఎన్‌డిఎలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అశోకగజపతికి గవర్నర్ పదవి దక్కింది. చంద్రబాబు కీలకంగా వ్యవహరించి తన నమ్మిన బంటుకు గవర్నర్ పదవి ఇప్పించుకున్నారు.

## పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి, పొంగులేటి

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు-బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు- ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు-, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు-కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు-కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు. తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు అన్నదాతల ఖాతాలో వేశామని స్పష్టం చేశారు. రైతును రాజు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని అన్నారు. రాబోయే 5 రోజుల్లో పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరువిడుదల చేస్తామని తెలియజేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా రైతు పథకాలు అమలు చేస్తున్నామని, రైతుభరోసా రైతులకు ఎకరాలకు రూ.12 వేలు అందించామని, రైతుల ఖాతాల్లో 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- జమ చేశామని చెప్పారు. సన్న ధాన్యానికి క్వింటాళ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మిగిలిన పంటలకు కూడా బోనస్ ఇస్తామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.



## పాఠశాలకు రంగులు వేయించి ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు

### రంగులు వేయించిన ఉపాధ్యాయునికి కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయ బృందం

వరంగల్ జులై 14 ,(నమస్తే ఉదయం బ్యూరో): పాఠశాలను విద్యార్థులతో కళకళలాడేలా మార్చిన ఉపాధ్యాయుడు చేసిన కృషి స్ఫూర్తిదాయకం.వరంగల్ మండలం,ఎంపీపీఎస్ పైడిపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పత్తి శ్రీరాములు ఎస్.జి.టి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.గత కొన్ని ఏళ్ల క్రితం పైడిపల్లికి బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఆయన బదిలీ అయి వచ్చిన సమయంలో పాఠశాలకు కొంతమంది విద్యార్థులే వచ్చేవారు. ఈ పాఠశాలలో పిల్లలను ఎందుకు చేర్చడం లేదని చుట్టుపక్కల తల్లిదండ్రులను తెలుసుకున్నారు. అక్కడ కనీస వసతులు కూడా లేవని విద్యార్థులను పాఠశాలకు పంపించమని తల్లిదండ్రులు తేల్చి చెప్పారు. ఈ విషయంపై ఆలోచించిన ఆయన పాఠశాల,తరగతి గదులు,స్వరూపాన్ని మార్చాలని నిర్ణయించుకున్నారు. పిల్లలకు ఆకర్షణీయంగా అందంగా పాఠశాల తరగతి గదులు అవసరమయ్యే వసతులు కల్పించాలనుకున్నారు.అనంతరం శ్రీరాములు డబ్బులతో ఆయనే సొంతంగా (ప్రైమర్) తెల్ల రంగుల డబ్బాలు 7 కొనుగోలు చేసి పైడిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదావత్ దస్రూ కు అందజేశారు. ఒక పెయింటర్ను మాట్లాడి తన సొంత డబ్బులు పెయింటర్ కు ఇచ్చి మూడు తరగతి గదులకు కలర్ వేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పత్తి శ్రీరాములు మాట్లాడుతూ... ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం లేదన్నారు.ఈ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులు చదువుతు న్నారని, పాఠశాల పాత గోడలతో కూడుకొని ఉండటం వలన పిల్లలను పంపించలేకపోతున్నామని తల్లిదండ్రులు తెలపడంతో ఈ ఆలోచనతో రంగులు వేయించడం జరిగిందని తెలిపారు .ఈ పాఠశాలలో సరైన సదుపాయాలు అన్ని వసతులతో పాటు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూని ఫారాలు,స్కూల్ బ్యాగ్ కిట్లు అందిస్తు న్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత పాఠశాల విద్యను బలో పేతం చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై కృష్ణమూర్తి,జి శ్రీను,ఎస్ పద్మ,ఎం వసంత,పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు రంగులు వేయించిన, ఉపాధ్యాయులు శ్రీరాములు దాత కు కృతజ్ఞతలు తెలిపారు.



## కలెక్టరేట్‌కి విచ్చేసిన సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి

### కలెక్టరెట్ లో ఉన్న వివిధ శాఖలకి చెందిన విభాగాలను వివరించిన కలెక్టర్

జనగామ, జూలై 14(నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి సోమవారం విచ్చేసారు. ముందుగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి కి ఘన స్వాగతం పలికారు అనంతరం... ఇటీవల .ఎన్ఏఎస్ ఫలితాల్లో దేశంలో ఎంపిక అయిన 50 జిల్లాలో జనగాం కి చోటు దక్కిన నేపథ్యంలో.ఎన్ఏఎస్ పరీక్ష కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణ ను, క్షేత్ర స్థాయిలో.. వివిధ పాఠశాల లలో ఎలా అమలు చేసారో.. పిపిటి ద్వారా విద్యాశాఖ అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీ కి తెలియజేసారు. అనంతరం కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కి స్వయం గా కలెక్టరెట్ లోని వివిధ విభాగాల అధికారులను, ఎక్కడెక్కడ ఏ శాఖ కి ఛాంబర్ లు కేటాయించారో తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

**మొదటి పేజీ తరువాయి...**

పదాలు వాడాలి, ఏ పదం వాడకూడదనేది తనకు తెలుసునని నొక్కిచెప్పారు. 'కంచం పొత్తు - మంచం పొత్తు' అంటే బీసీల భాషలో వియ్యం పొత్తు అనే అర్థం వస్తోందని గుర్తుచేశారు. వాళ్ల భాషలో 'మంచం పొత్తు' అంటే ఏంటో తనకు తెలియదని విమర్శించారు. సోమవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తీన్మార్ మల్లన్న కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల ఉద్యమాన్ని ఆపాలనే కవిత కుట్ర చేస్తున్నారని తీన్మార్ మల్లన్న ధ్వజమెత్తారు. దొరసానికి బీసీల భాష ఏం తెలుసని కవితని పరోక్షంగా విమర్శించారు. కవిత, ఆమె ప్రేరేపిత గుండాలు చేసిన అరాచకంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశానని తెలిపారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### పాఠశాల స్థాయి నుండే మొక్కల ప్రాధాన్యత ను తెలపాలి

### అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఉపయోగపడే మొక్కలు ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, జులై 14 (నమస్తే ఉదయం): జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ తరపున చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా.. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పసరమడ్ల అంగనవాడి కేంద్రాల్లో మొక్కలు నాటి ప్రారంభించారు.వనమహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా.. స్త్రీ ,శిశు,సంక్షేమ శాఖకు 500 మొక్కలు నాటాలన్న లక్ష్యం కి అనుగుణంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై మొక్కను నాటారు. కాలుష్య రహితం గా మారుతున్న పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని.. ఈ సందర్బంగా కలెక్టర్ తెలిపారు. అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పండ్ల, ఔషధమొక్కలను నాటడం ద్వారా అంగన్వాడి కేంద్రంలకు వచ్చే పిల్లల న్యూట్రిషన్ స్థాయిని కూడా మార్పు చేయవచ్చున్నారు. అనంతరం కేంద్రంలో ఉన్న గర్భిణీలు, బాలింతలను అంగన్వాడీ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.కేంద్రంలో ఉన్న గ్రుడ్లు, పప్పు నిల్వల నాణ్యతను పరిశీలించారు.ప్రీస్కూల్ పాఠ్యాంశాలుఏ విధంగా బోధిస్తున్నారని...పిల్లలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్త్రీ ,శిశు సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్, సీడీపీఓ సత్యవతి , సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో 79,917 కొత్త రేషన్ కార్డులు పంపిణీకి సిద్ధం



వరంగల్ జులై 14, (నమస్తే ఉదయం బ్యూరో): తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 79,917 కొత్త రేషన్ కార్డులను సోమవారం నుంచి పంపిణీ చేయనున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని జనగామ జిల్లాలో 10, 881 కార్డులు, భూపాలపల్లి జిల్లాలో 6,478, మహబూబాబాద్ జిల్లాలో 34,578, హనుమకొండ జిల్లాలో 13,718, ములుగు జిల్లాలో6,931 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్త రేషన్ కార్డులతో కలిపి మొత్తం 12,02,160 రేషన్ కార్డులు ఉన్నాయి. రేషన్ కార్డులు పొందడానికి లబ్ధిదారులు కొన్నేళ్లుగా రెవెన్యూ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో దరఖాస్తులను పరిశీలన జరిపి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. సోమవారం అధికారికంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , మంత్రుల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే రాష్ట్రంలోనే అన్ని జిల్లాల్లో అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## పేదవాడి సొంతింటి కలను సాకారం చేసిన ప్రజా ప్రభుత్వం

### అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు



జనగామ, జూలై 14(నమస్తే ఉదయం): జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచన మేరకు జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో,జనగామ పట్టణం 16వ వార్డు, వివిధ వార్డు లలో ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన లబ్ధిదారులకి సంబంధించిన ఇళ్ల ముగ్గులు పోసుకున్న సందర్భంలో సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి,మాజీ కౌన్సిలర్లు మెడే శ్రీను, గదే పాక రామచందర్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాల్నే సుధాకర్,ఎర్రవెల్లి ఆనందం,కడకంచి లక్ష్మి వీరమల్లు,తాండ్ర కౌసల్య,జనగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్ , శామీర్ పేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చడ గొండ కృష్ణ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్,యాదగిరి,ఎస్సి సెల్ గ్రామ అధ్యక్షులు తాండ్ర నర్సింగరావు,యూత్ కాంగ్రెస్ నాయకులు బనుక ప్రభాకర్,పవన్ రాజ్ ,రఘు, రాజశేఖర్,రాజు,రమేష్, రాజేష్ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## కాలంకాదు.. కాంగ్రెస్ కాటేస్తోంది

**మొదటి పేజీ తరువాయి...**

కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టు-కు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉ ద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను ఛేదిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఉద్యోగుల సమస్యలు దశలవారిగా పరిష్కరిస్తాం: డాక్టర్ దండ రాజిరెడ్డి

బుద్వేల్, జూలై14(నమస్తే ఉదయం) శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహయ సహకారాలను అందజేస్తానని వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి తెలిపారు. సోమవారం ఉద్యాన విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతురాజు యాదయ్య, చెంచు రామయ్యల నాయకత్వంలో ఉద్యోగులతో సమావేశమైనారు. ఉద్యోగులకు మెడికల్ రీయంబర్స్మెంట్ కల్పించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానన్నారు. టైం స్కేల్ వర్కర్స్ రిటైర్మెంట్ గ్రాట్యూటీ ఇచ్చేలా చూస్తానన్నారు. ఉద్యోగులకు రావాల్సిన



ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశమైన ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి

ప్రమోషన్లను ఇచ్చే విదంగా కార్యచరణ తో ముందుకు వెళతానన్నారు. రాష్ట్ర విభజన అనం తరం రావాల్సిన ఉద్యోగాల కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పొందుకునేలా చూసా బినన్నారు. ఉద్యోగుల సమస్యలు విని సానుకూలంగా స్పందించిన వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డికి ఉద్యోగులందరి తరపున అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజు యాదయ్య దన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రజనీకాంత్, ఉపాధ్యక్షురాలు కె. రాజేశ్వరీ, దీపారాణి, అనిల్ రెడ్డి, రత్నం, ముకేశ్, శ్రావణ్, రత్నకాంత్, రంజిత్ సింగ్, సంజీవరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్ సాగర్‌లోని ఐఐపీహెచ్‌కు డీమ్డ్ యూనివర్శిటిగా గుర్తింపు

బుద్వేల్, జూలై14(నమస్తే ఉదయం) నగర శివారులోని హిమాయత్ సాగర్ లో గల ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (ఐఐపీహెచ్) కు భారత ప్రభుత్వం డీమ్డ్ యూనివర్శిటీ గా గుర్తింపు కల్పిస్తు గెజిట్ విడుదల చేసింది. పబ్లిక్ హెల్త్ పౌండేషన్ ఆఫ్ ఇం డియా ఆధ్వర్యంలో ఈ సంస్థ పనిచేస్తుంది. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ ఈ గెజిట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఇఫ్ ఇండియా (పీహెచ్ఎఫ్ఐ) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేసు న్న పీహెచ్ఎఫ్ఐ చే స్థాపించబడిన ఐఐపీహెచ్ ప్రజా ఆరోగ్యం కోసం అనేక శిక్షణ కార్యక్రమాలను చేపడుతు వస్తుందన్నారు. భారత దేశంలో సంబవిస్తున్న ఆరోగ్య సమస్యలపై అధ్యయనం చేస్తు వాటిని అదిగమించడానికి ఐఐపీహెచ్ లో పరిశోధనలు కొనసాగుతున్నాయన్నారు. ప్రజా ఆరోగ్యంతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం పై కూడా ఐఐపీహెచ్

హిమాయత్ సాగర్ లో గల ఐ ఐ పీ హెచ్ కార్యాలయం




ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపడుతు వస్తుందన్నారు. కోవిడ్ వంటి వైరస్ ల సమయంలోను. ఐఐపీహెచ్ విశిష్ట సేవలందించిదన్నారు. ఆరోగ్య సవాళ్లను అదిగమి %శీ%చడానికి ఐఐపీహెచ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్శితులై అనేక మంది ప్రజల ఆరోగ్యం కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టడానికి ముందుకు వచ్చారన్నారు. ఇప్పటి వరకు ఐఐపీహెచ్ లో పరిమిత వైద్య కోర్సుల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, భవిష్యత్తులో అన్ని రకాల కోర్సులను ఈ సంస్థలో ఇవ్వడం జరుగుతుందన్నారు.



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నేపాల్ ప్రజా ప్రతినిధులు

# నేపాల్ ప్రజా ప్రతినిధులకు 10 రోజుల పాటు శిక్షణ

బుద్వేల్ జూలై14(నమస్తే ఉదయం) : నేపాల్ కు చెందిన ప్రజా ప్రతినిధులకు రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్డీపీఆర్) లో 10 రోజుల పాటు అర్బన్ గవర్నెన్స్ పై నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సును సోమవారం ఎన్ఐఆర్ పీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ నేపాల్ దేశాల మద్య 1950లో జరిగిన శాంతి సోదరత్వ ఒప్పందాలను గుర్తు చేశారు. ఈ ఒప్పందమే భారత్, నేపాల్ అనుబందానికి ఆధారంగా నిలబడిందన్నారు. బాంగ్లాదేశ్, భూటాన్, భారత్, నేపాల్ (బీబీఐఎన్) ఒప్పందం నేటికి ఆయా దేశాలలో కొనసాగుతున్నదన్నారు. సౌత్ అసయన్ అసోసియేషన్ ఫర్ రీజినల్ కో ఆపరేషన్ (సార్క్) వంటి బహుళతల వేదికలలో కలసి పనిచేస్తున్నారని గుర్తు చేశారు. దక్షిణాసియాలో సామర్థ్య నిర్మాణంపై ఎన్ఐఆర్డీపీఆర్ ప్రత్యేక దృష్టి పెడుతు ముందుకు సాగుతుందన్నారు. వ్యవసాయం, తోట కార్యాలు తదితర రంగాలలో మానవ వనరుల అభివృద్ధిపై భారత ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు రెండు దేశాల వారికి ఎంతో ఉపయోగంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఐ ఆర్ డీ పీ ఆర్ కు చెందిన డాక్టర్ ఎస్ రవీంద్ర ఎస్ గవళి, డాక్టర్ ఆంజన్ కుమార్ బాంజ తదితరులుపాల్గొన్నారు.



గగన్ పహాడ్ లో జరిగిన తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# తొట్టెల ఊరేగింపు కార్యక్రమం

బుద్వేల్ జూలై14(నమస్తే ఉదయం) : గగన్ పహడ్ బస్తీలో సోమవారం జరిగిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ పాల్గొని పూజలు చేశారు. ప్రజలందరు చల్లంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. గగన్ పహాడ్ లో అదివారం బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. పూజా కార్యక్రమాలలో నాయకులు తలారి అశోక్. సరికొండ వెంకటేశ్, ఎన్.ధనుంజయ, టీఆర్ శ్రీరాములు, ఎస్. జీవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**పూజలలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత పి.కార్తీక్ రెడ్డి :**

గగన్ పహాడ్ లో జరిగిన బోనాల తొట్టెల ఊరేగింపులో బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అమ్మవారి దయ ప్రజలందరిపై ఉం డాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్. వెంకటేశ్, తలారి శ్రీశైలం, ఎస్.దుర్గేశ్, టీఆర్ శ్రీరామ లు తదితరులు పాల్గొన్నారు.

**పూజలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి :**

మైలార్దేవుపల్లి డివిజన్ లో సోమవారం జరిగిన బోనాల తొట్టెల ఊరేగింపులో స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలన్నారు. బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

గగన్ పహాడ్ లో జరిగిన బోనాల ఊరేగింపులో పాల్గొన్న బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి






సీనియర్ సిటిజన్ కార్డులు ఇప్పించాలని డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్ కు వినతి పత్రం అందచేస్తున్న వయో వృద్ధులు

# సీనియర్ సిటిజన్ కార్డులు ఇప్పించండి

బుద్వేల్ జూలై14(నమస్తే ఉదయం) : 60సంవత్సరాలు నిండిన తమకు సీనియర్ సిటిజన్ కార్డులు ఇప్పించాలంటు సోమవారం పలువురు వయోవృద్ధులు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ ను సోమవారం కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ మాట్లాడుతూ, 60సంవత్సరాలు నిండిన వయో వృద్ధులు ఆదార్ కారు గాని, ఓటరు గుర్తింపు కార్డు కానీ జత చేసి ఒక దరఖాస్తును జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాలలో అందజేసినట్లయితే వారి దరఖాస్తులను పరిశీలించి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి అలాంటి వారికి కార్డులను అందజేస్తారన్నారు. డిప్యూటీ కమిషనర్ ను కలసిన వారిలో డి. పోచయ్య, ఎం.గణేశ్, పీ.కిషయ్య, మహ్మద్ ఆలీ తదితరులు ఉన్నారు.



# విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

**ఎంఈఓ వెంకటేశ్వరరావు**

కేటిదొడ్డి, జూలై 14(నమస్తే ఉదయం)ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచాలని కేటిదొడ్డి ఎంఈఓ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని గువ్వలదిన్నె, తండా, తదితర ప్రభుత్వ పాఠశాలలను ఎంఈఓ సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీ లించారు. ఎంఈఓ వెంటా హెచ్ఎం నజీయా బేగం, ఉపాధ్యాయులు ఉన్నారు.



పారిశుధ్య సిబ్బందికి డస్ట్ బిన్ లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్


# పరిసరాల పరిశుభ్రత అందరి భాధ్యత

**కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్**

బుద్వేల్, జూలై14(నమస్తే ఉదయం): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో అధికారులకు, సిబ్బందికి ప్రజలు సహకరంచాలని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్ అన్నారు. సోమవారం శివరాంపల్లిలో రాంకీ అధ్వర్యంలో అందజేసిన డస్టున్ లను పారిశుధ్య విభాగం సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చెత్త ను ప్రజలు ఇంటింటికి వచ్చే స్వచ్ఛ ఆటోలకు మాత్రమే ఇవ్వాలన్నారు. ఆత్యవసర పరిస్థితులలో వీధులలో ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ లలో వేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. అందుకే సాధ్యమైనంత వరకు చెత్తను ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు ఇచ్చినట్లయితే ఎలాంటి సమస్యలు ఉండవన్నారు. రాంకీ అధ్వర్యంలో అందజేసిన డగ్బిన్ లను పారిశుధ్య సిబ్బంది కీ అందజేశారు. అవసరమున్న చోట వాటిని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ ప్రవీణ్ కుమార్, రాంకీ సూపర్వైజర్ నర్సింహ్మారెడ్డి, జవాన్ బాబయ్య, శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు త్వరగా చేపట్టండి

బుద్వేల్, జూలై14(నమస్తే ఉదయం) : బవానీ కాలనీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామీ దేవాలయంలో రోడ్డు పనులను మధ్యలోనే ఆపివేయడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. వారం రోజుల క్రితం రోడ్డును ఎస్కవలేటర్ తో లెవల్ చేసిన వ్యక్తులు నేటికి రోడ్డు వేయకపోవడం తో ఇబ్బందిగా ఉదని, దేవాలయ కమిటీ సభ్యులు బి.ఆంజనేయులు వా పోయారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులను పూర్తి చేయాలన్నారు.



అసంపూర్తిగా వేసిన రోడ్డు

# మురుగు నీటిలో... వరి నాట్లు
# ఇండ్ల ముందు నిలిచిన మురుగు నీరు

**వాహనదారులు ఇబ్బందులు**




కేటిదొడ్డి, జూలై 14(నమస్తే ఉదయం)మురుగు నీరు రోడ్లపై నిల్వ ఉండటాని నిరసిస్తు గ్రామస్తులు వినూత్నంగా మురుగు నీటిలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. వివరాలోకి వెళ్లితే... కేటిదొడ్డి మండలం కుచినెర్ల గ్రామ రైతులు సోమవారం రోడ్డు పై నిలిచిన మురుగు నీటిలో వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... కుచినెర్ల గ్రామంలో నందిన్నె గ్రామానికి వెళ్లే రోడ్డుపై మురుగునీరు ఏరులై పారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్లల్లో నుంచి వచ్చే మురుగు రోడ్డుపైనే ప్రవహిస్తోంది. దీంతో మురుగు దిగువ ప్రాంతానికి వచ్చి చేరి మడుగులను తలపిస్తోంది. మురుగు నీటితో పాటు వర్షపు నీరు వచ్చి చేరి మడుగులా ఏర్పడటంతో వాహనాల రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా పందుల సంచారం పెరిగింది. ఈగలు, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. కొంతమంది ఇంటి ముందు ఉన్న మురుగు కాలువలను మట్టితో పూడ్చి వేయడంతో ఆ మురుగు నీరు పారేందుకు అవకాశం లేకపోవడంతో రోడ్డుపైకి చేరుతోంది. ఈ విషయం గ్రామ పంచాయతీ కార్యదర్శికి చెప్పిన వారు పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలిక మరమ్మత్తులు చర్యలు కాకుండా కాస్త నిధులు వెచ్చించి ఆ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ పై శాశ్వత పరిష్కార మార్గాల దిశగా అధికారులు పని చేసి డ్రైనేజీ పారుదల సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ప్రజలు అధికారులును కోరుకుంటున్నారు.

# ఆలయాల భూములను రక్షించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 14 (నమస్తే ఉదయం) కబ్జాకు గురైన ఆలయ భూములను పరిరక్షించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. గొందిమల్ల శ్రీఆంజనేయ స్వామి ఆలయ భూములు కబ్జాకు గురైన నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ కు బీజేపీ ఆధ్వర్యంలో గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ... అల్లంపూర్ మండలం గొందిమల్ల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన సర్వే నంబర్ 199 , 151 లలో దేవుని మాన్యం మొత్తం భూమి 28 ఎకరాలు భూమి ఉండగా 1980-81 సంవత్సరంలో శ్రీశైలం ప్రాజెక్టులో నీటి ముంపునకు గురైందన్నారు. గొందిమల్ల గ్రామ ప్రజలకు ఇండ్ల కొరకు సర్వే నెం 199/-2 లో ఎ.7.01 గుంటల భూమి గ్రామ ప్రజల కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇండ్ల నిర్మాణం కోసం గ్రామ ప్రజలకు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే మిగిలన భూమి సర్వేనెం : 199 లో ఎ. 5 ఎకరములు



ఆంజనేయస్వామి దేవాలయ పూజారి అయిన కె. జయమ్మ %ఖ/శీ% కేశవయ్య పేరు మీద ఉందన్నారు. అయితే ఇట్టి మిగులు భూమిని గొందిమల్ల గ్రామానికి చెందిన కొంత మంది రైతులు కబ్జా చేసుకున్నారు అని ఆ భూమిని ఆక్రమ దారుల నుండి కాపాడి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, ఐటి సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,పట్టణ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఆసీఫ్ అల్లంపూర్ మండల అధ్యక్షుడు గొందిమల్ల ఈశ్వర్ బిజెపి సీనియర్ నాయకులు మేడికొండ బీం షేన్ రావు గాంజ సాయి,రమేష్, గొంది మల్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే

# పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం

### ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

### వరంగల్ నగరంలోని 14వ డివిజన్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

### నియోజకవర్గంలో 3, 500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు



వరంగల్ జూలై 14 ,(నమస్తే ఉదయం బ్యూరో) కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్న తరుణంలో హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 160 మందినీ గుర్తించి అందులో భాగంగా 40 మందికి మంజూరు పత్రాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్ నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు డివిజన్/గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని కచ్చితంగా జైలు పంపిస్తా అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు..గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధంగా ఇసుక పాలసీ తీసుకుని వచ్చి ప్రభుత్వం రవాణా ఖర్చు తో లబ్ధిదారులకు ఇసుక అందించే విధంగా కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా లబ్ధిదారులందరూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని తమ సొంతింటి కలను సహకారం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు లబ్ధిదారులకు సూచించారు.నా వర్ధన్నపేట నియోజకవర్గం దళిత నియోజకవర్గం అని అంతా దళితులు, నిరుపేదలు ఉంటారని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు సముఖత వ్యక్తం చేసి 1000 నుంచి 1500 ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చారని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లి 30సం. రాలుగా నివాసం ఉంటున్న సుందరయ్య నగర్, ఎస్ ఆర్ నగర్, ఎన్ టి ఆర్ నగర్, వారికి పట్టాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 14 డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన - సారయ్య, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పత్రి రాజేష్, సౌరం బుచ్చమ్మ, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పస్తం శంకర్, మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీ, గ్రామ పార్టీ అధ్యక్షులు సౌరం చిన్ని, ముచ్చర్ల స్టాలిన్, ఈర్ల రాజేందర్, త్రికోవెల శ్రీను, లింగస్వామి, గొలుసుల సంతోష్, కడెం కుమార్, యూత్ నాయకులు పైసా మహేష్, ఖాన్న, భరత్, పిట్ట సుధీర్, తో పాటు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఆర్వో శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ సార్గు సాయి రాజ్ , లబ్ధిదారులు డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ ఆలయ ప్రహారీ గోడ, దిమ్మె నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ ఆవులు రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి, జూలై 14 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని పురాతన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సొంత నిధులతో నిర్మిస్తున్న ఆలయ నూతన ప్రహరీగోడ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కొరకు జరుగుతున్న దిమ్మె పనులను సోమవారం స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సింగజోగి రామేశ్వర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, జె.ప్రేమ్ కుమార్, దిట్టకవి గౌతమ్, మొహమ్మద్ బాబా, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## రిజర్వేషన్ల పెంపుతో

# బీసీలకు సామాజిక న్యాయం

### సీఎం,ఎమ్మెల్యే జిఎంఆర్

### చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొత్తకోట, జూలై 14(నమస్తే ఉదయం) కొత్తకోట మండల కేంద్రం... స్థానిక సంస్థల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ పెంపుతో, బీసీలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు, దేవరకద్ర నియోజకవర్గ కొత్తకోట మండల కేంద్రం చౌరస్తాలో,టౌన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే జిఎంఆర్ ల చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం... కొత్తపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారపు బీచ్పల్లియాదవ్ . కొత్తకోట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ పి. అరుణ శ్రీనివాస్. కొత్తకోట మాజీ జెడ్పీటీసీ డాక్టర్ పిజే బాబు మాట్లాడుతూ. బీసీలందరూ ప్రభుత్వానికి అండగా నిలవాలని కొత్తకోట టౌన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు, దేశం రేవంత్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. బీసీలకు రిజర్వేషన్ 42 శాతం రిజర్వేషన్ పెంపుతో సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం చారిత్రాత్మకమన్నారు వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీలు బీసీ సంఘాలు మద్దతు ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు.. పాపయ్య కృష్ణారెడ్డి , ఎన్ జే బోయజ్ , చెర్లపల్లి మాజీ సర్పంచ్ సూది రెడ్డి శేఖర్ రెడ్డి , వనపర్తి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జె ఎం మీషేక్ , మండల కార్యదర్శిలు ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి ,పట్టణ కార్యదర్శి పి రవీందర్ రెడ్డి, సాయిలు యాదవ్, గుంత రమణ, వెంకటేశ్వర్ రెడ్డి,సంద వెంకటేష్, సుభాష్, బి సి సెల్ అధ్యక్షులు కరాటే శ్రీను, ఎస్ సి సెల్ అధ్యక్షులు జె కె రాజు, మైనారిటీ అధ్యక్షులు ఈజాజ్,ముజీబ్,భాస్కర్, నరేందర్ సాగర్,పెంటన్న యాదవ్,బాలరాజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు,



## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు అద్దం పట్టేలా బోనాలు

### ఉజ్జయిని అమ్మవారి కటాక్షంతోనే తెలంగాణ సస్యశ్యామలంగా ఉంది

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, జూలై 14 (నమస్తే ఉదయం) బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని, బోనాల పండుగను నగర ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిలాల్లని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విశాల్ సుధాం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అరుణ్ గౌడ్, బాల, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్లను విడుదల చేయాలి

### తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట కమిటీ

### గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బండి అజయ్

కూకట్‌పల్లి, జూలై 14 (నమస్తే ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట కమిటీ గ్రేటర్ హైదరాబాద్, (కూకట్ పల్లి) అధ్యక్షుడు బండి అజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కూకట్ పల్లిలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరంఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రభుత్వం విద్యార్థులక్ను స్కాలర్షిప్ల ఇవ్వలేదని, వెంటనే కాంగ్రెస ప్రభుత్వం పేద ప్రజలకు స్కాలర్షిప్ లు ఇవ్వాలని, ఈ బిల్లు వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేసి, పార్లమెంట్లో బిల్ పాస్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ స్టీవెన్, జనరల్ సెక్రెటరీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, జూలై 14 (నమస్తే ఉదయం) కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత కలిగిన నాయకుడు ప్రతి క్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలు పరిష్కరించే మనసున్న డా. మల్లు రవి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డా. మల్లు రవి ఆయన నివాసానికి వెళ్లి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని దీవెనలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, సుంకన్న తదితరులు.



## పాపిరెడ్డి నగర్‌లో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి

### ఎమ్మెల్యేకు వెల్ఫేర్ సభ్యుల వినతి

కూకట్‌పల్లి, జూలై 14 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని బి.బ్లాక్ రోడ్ నెంబర్ 01,02 లలో పొంగిపోరాలుతున్న భూగర్భ డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలంటూ సోమవారం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి సమక్షంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరకేపూడి గాంధీని కలిసి వినతి పత్రం అందిస్తూ విజ్ఞప్తి చేశారు. నూతన భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయడం ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుందని చంద్ర రెడ్డి ఎమ్మెల్యే కు వివరించారు. సమస్యను సంబంధిత విభాగం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించాలన్న ఆదేశాలను జారీ చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి నరసింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్ , నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733